# కొండాపూర్ లో రైతుబంధు సంబరాలు









**-ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు భరోసా 12 వేల రూపాయలు పెంచి సకాలంలో రైతు భరోసా అందించిన సీఎం రేవంత్ రెడ్డి**

**-సకాలంలో రైతుబంధు పడడంతో కొండాపూర్ మండల కేంద్రంలో పేర్లు స్వీట్లు పంచుకున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు**

సత్యమేవ జయతే- కొండాపూర్ రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు 12వేల రుపాయలను రైతుల ఖాతాల్లో జమచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆత్మకమిటీ చైర్మెన్ వై.ప్రభు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొండాపూర్ సెంటర్లో రైతు భరోసా సంబరాల్లో భాగంగా టపాకాయలు కలిసి, స్వీట్స్ పంచుకొని సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వై ప్రభు, శ్రీకాంత్ రెడ్డి, సలాడకుల కుమార్ మాట్లాడుతూ రైతులను రాజు చేయలనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తోందన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాలతో సంబంధం లేకుండా సాగు చేస్తున్న ప్రతి గుంటకు రైతు భరోసా వేస్తుందని అన్నారు. 9వేల కోట్ల రుపాయలను రైతు భరోసా కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, జగ్గారెడ్డి ,నిర్మల జగ్గారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్,గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నర్సింలు, ఎంపీటీసీ కిషన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, మండల మాజీ యువజన అధ్యక్షులు సునీల్,మారేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్, గంగారం గ్రామ అధ్యక్షులు గోపాల్, నగేష్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 400 కుటుంబాలకు 20 లక్షలతో ఒక్కొక్క కుటుంబానికి 5 సంచుల చొప్పున రైతు కుటుంబాలకు ఎరువుల సంచులను పంపిణీ చేసిన మహర్షి పడమటి అనంత్ రెడ్డి



**రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.**

**-నాలుగు మెతుకులు మన నోట్లోకి వెళ్తున్నాయంటే అవి రైతు పంట పండిస్తేనే దేశంలో కులమత వేద లేకుండా పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు రైతు పండిస్తూనే తిండి తింటున్నారు**

**-బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పడమటి అనంత్ రెడ్డి**

కొండాపూర్ జూన్ 24 : కొండాపూర్ మండల గుంతపల్లి గ్రామనికి చెందిన పడమటి అనంత్ రెడ్డి మంగళవారం నాడు తన గ్రామంలో ఉన్న రైతులకు ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకొని రైతులకు కావాల్సిన ఎరువులను సుమారు 20 లక్షలతో కొనుగోలు చేసి గుంతపల్లి గ్రామంలో 400 కుటుంబాలకు 5 బ్యాగుల చొప్పున రైతులకు అందజేసి ఒక మహర్షిగా, ఒక శ్రీమంతుడిగా సామాన్య నాయకుడిగా నిలిచారు . బిఆర్ఎస్ నాయకుడు అనంత్ రెడ్డి గతంలో కూడా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గత సంవత్సరం పదో తరగతి విద్యార్థులకు సైకిలను అందించారు. గ్రామంలోని యువతకు ప్రోత్సహించటం గ్రామంలోనీ ఆడ పిల్లల పెళ్లిలకు ఆర్థిక సహాయం అందించటం లాంటి అనేక సామాజిక సేవలు మరెన్నో చేయటం జరిగింది. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ కొండాపూర్ మండలంలోని గుంతపల్లి గ్రామంలో జన్మించడం నా అదృష్టమని గ్రామంలో ఉన్న రైతులకు నేను సేవ చేయడం ఈ జీవితానికి ఎంతో ధన్యమని నేను భావిస్తున్నానని అన్నారు. అదేవిధంగా రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతు పంట పండిస్తూనే దేశంలోని ప్రతి ఒక్కరి నోట్లోకి నాలుగు మెతుకులు వెళ్తున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు గ్రామంలో ఉన్న 400 కుటుంబాలకు రైతులకు 20 లక్షల విలువ చేసే రసాయన ఎరువులను అందించమన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గుంతపల్లి గ్రామంలో ఇలాంటి గొప్ప మనిషి పుట్టడం మేము చేసుకున్న అదృష్టమనీ ఇలాంటి గొప్ప నాయకుడు ఉండడం మాకు ఆనందంగా ఉందని అన్నారు.

## బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

**-పట్టణ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు**

**-మహిళా విభాగం నాయకురాలు విజయలక్ష్మి**

సత్యమేవ జయతే-సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని హస్తా బల్ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో ఆషాడ మాసం పురస్కరించుకొని సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు మాట్లాడుతూ.. ఆషాడ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఘనంగా జరుపుకుంటామని, వచ్చే నెల రెండవ మంగళవారం 8వ తేదీన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ప్రతి ఒక్క నాయి బోనాల ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మహిళా విభాగం నాయకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ.. రాబోయే ఆషాడ మాసం బోనాల పండుగకు నాయి బ్రాహ్మణ సేవా సంఘం మహిళ విభాగం నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా మహిళల అందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ఉపాధ్యక్షుడు రాంజోల్ ప్రభు, కార్యదర్శి మురహరి, సలహాదారుడు గోపాల్, యూత్ గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, యూత్ ప్రెసిడెంట్ చరణ్, ప్రధాన కార్యదర్శి రాము, ఉపాధ్యక్షులు అనిల్, మహిళా విభాగం సభ్యులు నాగమణి, పార్వతమ్మ, కవిత, కావ్య తదితరులు పాల్గొన్నారు.

